٣٣٣٦ - [ ١٣ ] ( لم تتم دراسته ) (٢/٩٩٧)

وَعَنْ سَعِيْدِ بْنِ الْمُسَيَّبِ قَالَ: قَالَ عُمَرُ بْنُ الْخَطَّابِ رَضِيَ اللهُ عَنْهُ أَيُّمَا امْرَأَةٍ طُلِّقَتْ فَحَاضَتْ حَيْضَةً أَوْ حَيْضَتَيْنِ ثُمَّ رُفِعَتْهَا حَيْضَتُهَا فَإِنَّهَا تَنْتَظِرُ تِسْعَةَ أَشْهُرٍ فَإِنْ بَانَ لَهَا حَمْلٌ فَذَلِكَ وَإِلَّا اعْتَدَّتْ بَعْدَ التِّسْعَةِ الْأَشْهُرِ ثَلَاثَةَ أَشْهُرٍ ثُمَّ حَلَّتْ. رَوَاهُ مَالِكٌ.

3336. (13) [2/997-అపరిశోధితం]

స'యీద్ బిన్ ముసయ్యిబ్ కథనం: 'ఉమర్ బిన్ 'ఖ'త్తాబ్ (ర) ఇలా ఆదేశించారు, '' 'తలాఖ్ ఇవ్వబడిన స్త్రీకి ఒకటి, రెండు బహిష్టులు వచ్చి మూడవ బహిష్టు కాక పోతే, ఆ స్త్రీ 9 మాసాల వరకు నిరీక్షించాలి. ఒకవేళ గర్భం ఉంటే ప్రసవమే ఆమె ఇద్దత్ అవుతుంది. లేకపోతే 9 మాసాల తర్వాత, 3 మాసాలు 'ఇద్దత్ గడపాలి. ఈ 'ఇద్దత్ తర్వాత ఆమె ధర్మసమ్మతం అవుతుంది. (మాలిక్)

=====

١٦- بَابُ الْإِسْتِبْرَاءِ

## 16. గర్భ శుద్ధి (ఇస్తిబ్'రాఅ')

ఇస్తిబ్'రాఅ' అంటే గర్భాన్ని పరిశుద్ధపరచడం అని అర్థం. అంటే ఒకవేళ ఎవరైనా బానిసరాలిని కొన్నా, లేక యుద్ధ ధనంగా లభించినా ఒక బహిష్టు వరకు యజమాని ఆమెతో సంభోగం చేయకుండా ఉండాలి. ఒకవేళ బహిష్టు అయితే ఆమె గర్భవతి కాదని తెలిసిపోతుంది. బహిష్టు అయిన తర్వాత ఆమెతో సంభోగం ధర్మసమ్మతం అవుతుంది. ఒకవేళ గర్భవతి అని తెలిస్తే సంభోగం చేయరాదు. దీన్నే ఇస్తిబ్ *రా'అర్రహ్మ్* అంటారు. అంటే ఆ బానిసరాలి గర్భం పిండం లేకుండా ఖాళీగా ఉంది. 'హై'ద్ తర్వాత పరిశుభ్రమైన గిన్నెలో నీళ్ళు వేయవచ్చును. ఇది ఇంతకు ముందు సంభోగం అయిన స్త్రీకే వర్తిస్తుంది. కన్యలకు, కన్యగా ఉండే బానిసరాలికి వర్తించదు.

### మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٣٣٣٧ - [ ١ ] ( صحيح ) (٢/٩٩٧)

عَنْ أَبِي الدَّرْدَاءِ قَالَ: مَرَّ النَّبِيُّ صلى الله عليه وسلم بِامْرَأَةٍ مُجِحٍّ فَسَأَلَ عَنْهَا فَقَالُوْا: أَمَةٌ لِفُلَانٍ قَالَ: "أَيُلِمُّ بِهَا؟" قَالُوْا: نَعَمْ. قَالَ: "لَقَدْ هَمَمْتُ أَنْ أَلْعَنَهُ لَعْنًا يَدْخُلُ مَعَهُ فِي قَبْرِهِ كَيْفَ يَسْتَخْدِمُهُ وَهُوَ لَا يَحِلُّ لَهُ؟ أَمْ كَيْفَ يُوَرِّثُهُ وَهُوَلَا يَحِلُّ لَهُ؟" رَوَاهُ مُسْلِمٌ.

3337. (1) [2/997-దృఢం]

అబూ దర్'దా (ర) కథనం: ప్రవక్త (స) బిడ్డ కనబోతున్న ఒక బానిసరాలి వద్దకు వెళ్ళారు. ఆమె గురించి వివరాలు అడిగారు. 'ఈమె ఎవరి బానిసరాలు' అని అడిగారు. ప్రజలు 'ఈమె ఫలానా వ్యక్తి బానిసరాలు' అని తెలిపారు. అప్పుడు ప్రవక్త (స), 'అతడు గర్భవతిగా ఉన్నప్పుడు ఆమెతో సంభోగం చేసాడా?' అని అడిగారు. దానికి ప్రజలు, 'అవును,' అని అన్నారు. అప్పుడు ప్రవక్త (స) 'నేను ఇటువంటి వ్యక్తిని శపించాలనుకుంటున్నాను. ఆ శాపం అతనితో పాటు అతని సమాధిలోనికి పోతుంది. అసలు ఆ వ్యక్తి ఆ బిడ్డ ద్వారా ఎలా సేవ పొందగలడు? అది అతనికి ఎంతమాత్రం ధర్మం కాదు. లేదా అతడు ఆ బిడ్డను ఎలా వారసుడు చేయగలడు? ఆ బిడ్డ అతని బిడ్డ కాదు. ఆ బిడ్డ అతని వారసుడు కాడు.'' అని అన్నారు.[102] (ముస్లిమ్)

### రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

٣٣٣٨ - [ ٢ ] ( لم تتم دراسته ) (٢/٩٩٨)

عَنْ أَبِي سَعِيْدِ الْخُدْرِيِّ رَفَعَهُ إِلَى النَّبِيِّ صلى الله عليه وسلم. قَالَ فِي سَبَايَا أَوْطَاس: "لَا تُوْطَأُ حَامِلٌ حَتَّى تَضَعَ وَلَا غَيْرُ ذَاتِ حَمْلٍ حَتَّى تَحِيْضَ حَيْضَةً". رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ وَالدَّارِمِيُّ.

3338. (2) [2/998-అపరిశోధితం]

అబూ స'యీద్ 'ఖుద్రీ (ర) కథనం: ప్రవక్త (స) అవ్'తాస్ యుద్ధ ఖైదీల్లోని బానిసరాళ్ళ గురించి, గర్భవతులైన బానిస రాళ్ళతో వారు బిడ్డను కనేవరకు వారితో సంభోగం చేయ రాదని, గర్భవతులు కాని బానిస రాళ్ళతో ఒక బహిష్టు అయ్యేవరకు వారితో సంభోగం చేయరాదని ఆదేశించారు.[103] (అ'హ్మద్, అబూ దావూద్, దార్మి)

---

102) వివరణ-3337: అంటే ఇస్తిబ్'రాఅ' అవకుండా ఆ బానిస రాలితో సంభోగం చేస్తే జన్మించిన బిడ్డ, అతనికే చెందినవాడు కావచ్చు, అతడు స్వతంత్రుడు కావచ్చు. ఆ బిడ్డను బానిస చేయడం మంచిది కాదు. ఒకవేళ ఆ బిడ్డ అతనికి చెందక పోవచ్చు. ఆ బిడ్డ అతని వారసు కాలేడు. రెండు విషయా ల్లోనూ సమస్య తల ఎత్తు తుంది. అందువల్ల ఇస్తిబ్'రాఅ' చేయడం చాలా అవసరం.

103) వివరణ-3338: అవ్'తాస్ అన్నది ఒక ప్రదేశం పేరు. ఇది తాయిఫ్‌కి సమీపంలో ఉన్నది. ఇక్కడ యుద్ధం

٣٣٣٩ - [ ٣ ] ؟ (٩٩٨/٢)

وَعَنْ رُوَيْفَعِ بْنِ ثَابِتٍ الْأَنْصَارِيِّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَوْمَ حُنَيْنٍ: "لَا يَحِلُّ لامرئٍ يُؤْمِنُ بِاللهِ وَ الْيَوْمِ الْآخِرِ أَنْ يَسْقِيَ مَاءَهُ زَرْعَ غَيْرِهِ. يَعْنِي "إِتْيَانَ الْحَبَالَى" .وَلَا يَحِلُّ لِامْرِئٍ يُؤْمِنُ بِاللهِ وَالْيَوْمِ الْآخِرِ أَنْ يَقَعَ عَلَى اِمْرَأَةٍ مِنَ السَّبْيِ حَتَّى يَسْتَبْرِئَهَا وَلَا يَحِلُّ لِامْرِئٍ يُؤْمِنُ بِاللهِ وَالْيَوْمِ الْآخِرِ أَنْ يَبِيْعَ مَغْنَمًا حَتَّى يُقْسَمَ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَرَوَاهُ التِّرْمِذِيُّ إِلَى قَوْلِهِ" زَرْعَ غَيْرِهِ".

3339. (3) [2/998]

రువై ఫ'అ ఇబ్నె సా'బిత్ అ'న్సారీ (ర) కథనం: ప్రవక్త (స) 'హునైన్ యుద్ధం రోజు, "అల్లాహ్‌నూ, తీర్పుదినాన్ని విశ్వసించే వ్యక్తికి తన నీటిని ఇతరుల పొలంలో వేయడం ధర్మం కాదు." అంటే తన వీర్యాన్ని గర్భవతిగా ఉన్న స్త్రీ గర్భంలో వేయడం, ఆమెతో సంభోగం చేయడం ఇస్తిబ్‌రాఅ' చేయకుండా ధర్మం కాదు. అదేవిధంగా అల్లాహ్‌నూ, తీర్పు దినాన్ని విశ్వసించే వ్యక్తి ఇస్తిబ్‌రా'అ చేయకుండా పట్టుబడ్డ బానిసరాలితో సంభోగం ధర్మం కాదు. అదేవిధంగా అల్లాహ్‌నూ, తీర్పుదినాన్ని విశ్వసించే వ్యక్తి యుద్ధధనాన్ని పంచక ముందే అమ్మడం ధర్మసమ్మతం కాదు," అని ప్రవచించారు. (అబూ దావూద్, తిర్మిజి')

## మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

٣٣٤٠ - [ ٤ ] ( لم تتم دراسته ) (٩٩٩/٢)

عَنْ مَالِكٍ قَالَ: بَلَغَنِيْ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم كَانَ يَأْمُرُ بِاسْتِبْرَاءِ الإِمَاءِ بِحَيْضَةٍ إِنْ كَانَتْ مِمَّنْ تَحِيْضُ وَثَلَاثَةِ أَشْهُرٍ إِنْ كَانَتْ مِمَّنْ تَحِيْضُ وَيَنْهَى عَنْ سَقْيِ مَاءِ الْغَيْرِ

3340. (4) [2/999-అపరిశోధితం]

మాలిక్ ఉల్లేఖనం: ఒక వార్త ఇలా నాకు అందింది: "ప్రవక్త (స) బానిసరాళ్ళ విషయంలో ఒక 'హై'ద్ ద్వారా ఇస్తిబ్‌రాఅ' చేయమని ఆదేశించే వారు. బహిష్టు వచ్చే వారైనా, రాని వారైనా మూడు నెలలు వీక్షించమని ఆదేశించే వారు. అదే విధంగా ఇతరుల పొలంలో నీళ్ళు పేయటాన్ని కూడా వారించే వారు. అంటే ఇతరుల ద్వారా గర్భవతులుగా ఉన్నవారితో కూడా సంభోగం చేయరాదని వారించారు. (ర'జీన్)

٣٣٤١ - [ ٥ ] ( لم تتم دراسته ) (٩٩٩/٢)

وَعَنِ ابْنِ عُمَرَ: أَنَّهُ قَالَ: إِذَا وُهِبَتِ الْوَلِيْدَةُ الَّتِيْ تُوْطَأُ أَوْ بِيْعَتْ أَوْ أُعْتِقَتْ فَلْتَسْتَبْرِئْ رَحِمَهَا بِحَيْضَةٍ وَلَا تَسْتَبْرِئُ الْعَذْرَاءُ. رَوَاهُمَا رَزِيْنٌ.

3341. (5) [2/999-అపరిశోధితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) అభిప్రాయం: సంభోగం చేయబడిన బానిసరాలు కానుకగా ఇవ్వబడినా, కొన్నా లేదా ఆమెను విడుదల చేసినా ఆమె తన గర్భాన్ని ఒక బహిష్టు ద్వారా పరిశుభ్రపరచాలి. అంటే ఒక బహిష్టు వరకు ఆగాలి. ఆమె యజమాని ఇస్తిబ్ రాఅ' చేయకుండా ఆమెతో సంభోగం చేయరాదు. కన్యలతో ఇస్తిబ్‌రాఅ' చేయనవసరం లేదు. ఎందుకంటే వారి గర్భం ముందు నుండి ఖాళీగా, పరి శుభ్రంగా ఉంది. ఇస్తిబ్‌రాఅ' చేయకుండానే వారితో సంభోగం చేయవచ్చును. (ర'జీన్)

=====

## ١٧- بَابَ النَّفَقَاتِ وَحَقِّ الْمَمْلُوْكِ

## 17. బానిసల హక్కులు, వారికోసం ఖర్చుచేయటం

భర్త మరియు యజమాని బాధ్యత, భార్యాబిడ్డల, బానిసల, బానిసరాళ్ళ హక్కులను చెల్లించడం. ఒకవేళ భర్త తన భార్యకు 'తలాఖ్ ర'దాయీ ఇచ్చినాసరే 'ఇద్దత్ పూర్తయ్యే వరకు, అన్నపానీయాలు సమకూర్చాలి. ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ **ఆదేశం**: "(విడాకుల తరువాత) పూర్తి రెండు సంవత్సరాల పాలగడువు పూర్తి చేయవలెనని (తల్లి దండ్రులు) కోరినట్లయితే, తల్లులు తమ పిల్లలకు పాలివ్వాలి. బిడ్డ తండ్రిపై, వారికి తగు రీతిగా భోజనం మరియు వస్త్రాలిచ్చి పోషించవలసిన బాధ్యత ఉంటుంది. శక్తికి మించిన భారం ఏ వ్యక్తిపై కూడా మోపబడదు. తల్లి తనబిడ్డ వలన కష్టాలకు గురికాకూడదు. మరియు తండ్రికూడా తనబిడ్డ వలన (కష్టాలకు గురికాకూడదు). మరియు (పాలిచ్చే తల్లిని పోషించే బాధ్యత తండ్రిపై ఉన్నట్లు తండ్రి చనిపోతే)

జరిగింది. చాలా మంది స్త్రీలు పట్టుబడ్డారు. యుద్ధ ధనంగా ప్రవక్త అనుచరులకు దొరికారు. వీరిలో కొందరు గర్భవతులు, మరి కొందరు గర్భం ధరించనివారు. ఇస్తిబ్‌రా'అ అయిన తర్వాతనే వారితో సంభోగం చేయా లని ఆదేశించారు. అలా చేయని పక్షంలో పై 'హదీసు'లో వచ్చిన అభ్యంతరమే ఇక్కడ కూడా వస్తుంది.